8-1-1993 శుక్రవారం 10 పేజీలు సంపుటి : 64 సంచిక :2 విడిప్రతి : రు. 2.00 లు

Regd. No. H.N.L. 18

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

శ్రీ ఖాదీ ఎంపోరియం

ఎ.సి. సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 26909

పొందూరు ప్యూర్ ఖాదీ, అన్ని మిల్లుల సూటింగ్స్, షర్టింగ్స్, కర్టన్ క్లాత్, బెడ్‌షీట్స్, కార్ సీట్ కవర్లు అందరికీ అందుబాటైన ధరలో లభిస్తాయి.

# నెల్లూరు బంగారు బజారు గడగడలాడింది!

హైదరాబాదు, గుంటూరు నుండి దండెత్తి వచ్చిన ఇన్‌కంటాక్స్ ఇంటలిజెన్స్ డైరెక్టరేట్‌కు చెందిన సుమారు ఎనభై మంది ఆఫీసర్లు, సిబ్బంది 6,7 తేదుల్లో నెల్లూరు బంగారు బజారును గడగడలాడించి వేశారు. 8తేది కూడా ఈ బృందం నెల్లూరులోనే వుంది. వచ్చిన బృందంలో పదహారుమంది మహిళా అధికార్లు కూడా వున్నారు. కొందరు కార్లలో, ఎక్కువ మంది టూరిస్టు బస్‌లో దిగారట.

6తేది మధ్యాహ్నం హఠాత్తుగా దూకిన ఈ బృందం ఎనిమిది మంది బంగారు నగల వ్యాపారుల షాపులకు నోటీసులు తీసుకొచ్చిందని, అందులో మూడు అంగళ్లకు చెందినవారు మొహం తప్పించడమో, అంగట్లో దొరకకుండడమో జరిగిందని అక్కడ అనుకుంటున్నారు. ఐదు మది మాత్రం లద్దులాగా దొరికినట్లున్నారు. ఈ ఇన్‌కంటాక్సు బృందం నెల్లూరులో బంగారు వెండి నగల షాపులను స్థనకల్య పరీక్ష గావించడమే కాదు, ఆయా అంగళ్లలో దొరికిన

> ఇంత పెద్ద మొత్తం మున్నెన్నడూ పట్టుబడలేదా?

రికార్డులను బట్టి వారి వారి ఖాతాదారుల కోసం అనేక గ్రామాలకు పోయివున్నారని తెలుస్తున్నది. ఇన్‌కంటాక్సు బృందం దిగిందనగానే, బంగారు అంగళ్లన్నింటికి మద్రాసు బర్మాబజారు లోని స్మగ్లింగ్ షాపుల వలె రెప్పపాటులో షట్టర్లు మూత పడ్డాయట. ఎక్కడ దొంగలు అక్కడ అన్నట్లు ఎక్కడి వారక్కడ, మరీ మార్వాడీ షాపులవారైతే, అంగళ్లు ఇండ్లతోటి అప్రమత్తమై పోయారంటున్నారు. ఈ దాడిలో కిలోల కొద్దీ బంగారు, టన్నుల కొద్దీ వెండి, లక్షలు విలువ చేసే కరెన్సీ కట్టలు, షేర్ సర్టిఫికెట్లు, ముఖ్యమైన పత్రాలు దొరికినట్లు వదంతులను బట్టి తెలుస్తున్నది. వారి లక్ష్యంలో ఉన్న షాపులు, వారి ఇండ్లు, వారి వారి గుమాస్తాల ఇండ్లుకూడా ఒకేసారి శోధించినట్లు తెలుస్తున్నది.

ఒక షాపు మీద దాడిలో సుమారు 50 కిలోల బంగారు, ఒకటిన్నర టన్నుల వెండి, పది లక్షలు విలువ చేసే ఐదు వందల రూపాయల కరెన్సీ కట్టలు దొరికినట్లు; ఈ అంగడిలో 7 వ తేది

> ఐ.డి.ఐ. వారి ముట్టడి —
> కిలోల కొద్దీ బంగారు —
> టన్నుల కొద్దీ వెండి —
> లక్షల కొద్దీ కరెన్సీ —
> షేర్ సర్టిఫికేట్లు దొరికాయా ?

రాత్రి 3.30 వరకు సెర్చ్ జరిగినట్లు, లెక్కలో లేని బంగారు నగలు వగైరాలతో సూట్‌కేసులు నింపుకొని 8 తేది వుదయం పది గంటల ప్రాంతంలో కార్లెక్కినట్లు తెలుస్తున్నది. అంగడి వెనుకనే వున్న

కొరవ 5 పేజీలో

# కోట్లకు గాలంవేసిన నాయుడు!

ముఖ్యమంత్రి శ్రీకోట్ల విజయభాస్కరరెడ్డిని రాపూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచిపోటీ చేయాల్సిందిగా రాపూరు శాసన సభ్యుడు శ్రీ నువ్వుల వెంకటరత్నం నాయుడు ఆహ్వానించారు. ఇటీవల నాయుడు హైదరాబాదులో ముఖ్యమంత్రిని కలిసి రాపూరుకు ఆహ్వానించారట. "మీరు గనక అంగీకరించేట్లయితే ఇప్పుడే రాజీనామా చేస్తాను" అని నాయుడు గారు కొస్తంత ఆవేశంగా అనే సరికి ముఖ్యమంత్రి చిరునవ్వు నవ్వారట.

"నాయుడు గారూ రాపూరు నాకు కొత్తదేమీ కాదు. గతంలో ఏ.సి.మరణానంతరం పరిశీలకుడుగా నెల్లూరుకు వచ్చి ఆనం సంజీవరెడ్డి గారి అభ్యర్థిత్వాన్ని సిఫారసు చేసి, విపోటిగా గెలిచేందుకు అవకాశం కల్గించింది నేనే గదా " అని కోట్లతో అన్నారట. అందుకు నాయుడు పట్టు వదలకుండా " మీరు గనక రాపూరుకు వస్తే ఏకగ్రీవంగా గెలిపించి పంపుతాన్నా "రట. నాయుడు గారి ప్రతిపాదనకు 'కోట్ల' "నో "అన్నప్పటికీ ఆఆహ్వానానికి ముఖ్యమంత్రిగారు నిలువెల్లా పులకించిపోయినట్లు అభిజ్ఞవర్గాల భోగట్టా. ముఖ్యమంత్రి దగ్గర ప్లస్ పాయింట్ సంపాదించుకున్న నాయుడు గారి ద్వారా నెల్లూరు జిల్లాకు ఏదైనా లైటు కారు దక్కుతుందేమో వేచి చూడాల్సిందే.

## హైదరాబాదు విశేషాలు

### సమైక్య వేదికపై అనైక్య శంఖారావం

ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవన్నట్లు ఒకే వేదిక మీద తెలుగు దేశం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాసింత సేపు కూడా కూర్చోలేరని తేలిపోయింది. సారావ్యతిరేక ఉద్యమానికి ఊపిరి పోసే విధంగా ఈనాడు రామోజీరావు శంఖారావం క్యాసెట్లు తయారు చేయించి వాటి విడుదల సందర్భంగా సమైక్య వేదికను ఏర్పాటు చేసి తెలుగుదేశం, కాంగ్రెస్ నాయకులను పిలిచారు. ఇంకేముంది తెలుగు దేశం అధినేత ఎన్టీఆర్ మందీ మార్బలంతో రాగా, ముఖ్యమంత్రి కోట్లవారు కాంగ్రెస్ నాయకులందర్నీ కట్టకట్టుకుని మరీ వచ్చారు. తీరా ప్రారంభోపన్యాసంలో ఎన్టీఆర్ విజృంభించి తన సహజ ధోరణిలో కాంగ్రెస్ వారిపై వీరంగం చేయడం మొదలెట్టాడు. ఇది సహించని సమాచార శాఖ మంత్రి పసల పెంచలయ్య ఎన్టీఆర్ ఉపన్యాసానికి అభ్యంతరం చెప్పడంతో కాంగ్రెస్ వారంతా పెంచలయ్యకు మద్దతు పలికారు.

కొరవ 5 పేజీలో

### భ్రమలో 'హనుమ'

నగరంలో ఇటీవల జరిగిన సభలో రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు తన బద్ధశత్రువు నేదురుమల్లి జనార్ధనరెడ్డిని ముఖ్యమంత్రి అంటూ సంబోధించి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. పదవిలో వున్నంత కాలం జనార్ధనరెడ్డిని ముఖ్యమంత్రి నుంచి క్రిందకు త్రోయడానికి అహోరాత్రులు శ్రమించిన హనుమంతరావు ఇప్పుడు జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నాడన్న "భ్రమలో" వుండటం విచిత్రమే. అయితే అదే సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి గారు కూడా వుండటంతో హనుమంతరావు నాలుక్కరుచుకోవాల్సి వచ్చింది. 'హనుమ' నోట 'జనార్ధనస్తోత్రం' ఏమిటబ్బా" అని సభికులంతా ముక్కున వేలేసుకున్నారు.



కలసి వుంటే కలిగే సుఖానికి గుర్తుగానేనా కలిసి తినడం!

(ముఖ్యమంత్రికి మాజీ ముఖ్యమంత్రి విందు దృశ్యం)

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో అన్ని ప్రసిద్ధి గాంచిన కంపెనీల
జెంట్స్ రెడిమేడ్ గార్మెంట్స్ పై గొప్ప తగ్గింపు
విమల్‌కార్డ్ హోల్డర్ డిస్కౌంటు
10 to 50%
4.1.93 నుండి 14.1.93 వరకు
Sero
Dunhill
City
Van Heusen
ParkAvenue
Proline
విమల్ జంక్షన్
కాపువీధి :: నెల్లూరు - ఫోన్: 25420

నెల్లూరులో అతిపెద్ద మహిళా షోరూం
లేటెస్ట్‌ఫ్యాన్సీ చీరలకు విచ్చేయండి!
మైసూరు క్రేప్
ప్రింటెడ్ శిల్క్
అశ్విని 3D
సౌత్ కాటన్
బెంగాలీ కాటన్
Bee Kay Sarees
VIMAL Authorised Dealers:
Garden VARELI SAREES
DEALERS:
PEACOCK
SREEMATHI
GIRIJA SILK SAREES
కంచి పట్టు పావడాలకు విచ్చేయండి!
పెరియపాళెం చీరలు మా ప్రత్యేకత
PHONE: 28095
రూప్‌సాగర్
కాపువీధి • నెల్లూరు-1
మాకు మా రూప్ సాగర్ కార్డ్ తీసుకున్న తక్షణం 10% డిస్కౌంట్ మరియు ఎన్నో సౌకర్యములు లభించును
All Banks' Credit Cards are Accepted

